# గులాబీ గెలుపును ఆపలేరు

- ఇక్కడ నాదే జయం.. అక్కడ కేసీఆర్‌దే ఘన విజయం..
- కొత్తగూడెం బైక్ ర్యాలీలో బీఆర్ఎస్ అభ్యర్థి వనమా
- గులాబీమయమైన కొత్తగూడెం, హాజరైన 'వద్దిరాజు'


రోడ్‌షోలో మాట్లాడుతున్న వనమా

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ): కొత్తగూడెం నియోజకవర్గంలో గులాబీ గెలుపును ఎవ్వరూ ఆపలేరని స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. ఇక్కడ తనదే విజయమని, అక్కడ సీఎం కేసీఆర్‌దే ఘన విజయమని తేల్చిచెప్పారు. తెలంగాణ అంతటా గులాబీ గాలి వీస్తోందని అన్నారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలో మంగళవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ముందు భాగాన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర బుల్లెట్ వాహనం నడిపారు. ర్యాలీ మధ్యలో ప్రచార రథంపై బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వచ్చారు. ర్యాలీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలను ఎంతగానో అభివృద్ధి చేశానని, ఈ సారి కూడా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఎవరు ఎన్ని కుతంత్రాలు చేసినా విజయం తన దేనని, ప్రజలంతా తనవైపే ఉన్నారని అన్నారు. అప్పుడప్పుడు వచ్చిపోయే టూరిస్టులను ప్రజలు పట్టించుకోవడం లేదని స్పష్టం చేశారు.

**కొత్తగూడెం గులాబీమయం..**

అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరి రోజు కొత్తగూడెం పట్టణం గులాబీమయమైంది. సుమారు 2 వేల బైకులతో కొత్తగూడెం సెంటర్‌లో ప్రారంభమైన ఈ ర్యాలీ ఇల్లెందు క్రాస్ మీదుగా పాల్వంచ పెద్దమ్మతల్లి గుడి వరకు కొనసాగింది. బీఆర్ఎస్ నేతలు జేవీఎస్ చౌదరి, భీమా శ్రీధర్ పాల్గొన్నారు.

# నా గెలుపు నవశకానికి నాంది

- 30న మన వేలికి ఇంకు.. 3న నియోజకవర్గమంతా పింకు..
- ఖమ్మంలో బీఆర్ఎస్ గెలుపు.. అభివృద్ధికి మలుపు అవుతుంది
- ఎన్ని కుతంత్రాలు పన్నినా నా విజయాన్ని ఎవ్వరూ ఆపలేరు
- కుట్రలకు సమాధానాన్ని 3న నియోజకవర్గ ప్రజలే చెబుతారు
- బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్.. నగరంలో 3 వేల బైకులతో ర్యాలీ..

ఖమ్మం, నవంబర్ 28: ఖమ్మం నియోజకవర్గంలో తన గెలుపు నవశకానికి నాంది అవుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఖమ్మంలో బీఆర్ఎస్ గెలుపు మరింత అభివృద్ధికి మలుపు అవుతుందని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో మంగళవారం 3 వేల బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావుతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్ మాట్లాడారు. తమ విజయం ప్రత్యర్థులకు కనిపించేలా తమ పార్టీ చేపట్టిన మోటార్ సైకిల్ ర్యాలీ అద్భుతంగా ఉందని అన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో హాజరై ఈ ర్యాలీని విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు, ప్రజలకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. అయితే ఇటీవల ఎవరో వ్యక్తి తన పేరుతో ఖమ్మం ప్రజలకు వాయిస్ కాల్స్ పంపిస్తున్నారని అన్నారు. సూట్‌కేస్ గుర్తుకు ఓటేయాలంటూ అందులో చెబుతూ ఓటర్లను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఇలా ఎవరో వ్యక్తుల పేర్లతో, మాటలతో తన ప్రత్యర్థులే ఇలాంటి కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి తప్పుడు విధానాలతో తన విజయాన్ని అడ్డుకోలేరనే విషయాన్ని వచ్చే నెల 3న ఇక్కడి ప్రజలు అర్థమయ్యేలా చెబుతారని అన్నారు. ఇలాంటి తప్పుడు విధానాలను ప్రజలు గమనించి ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో సమాధానం చెప్పాలని ప్రజలను కోరారు. 30న మన వేలికి ఇంకు, 3న ఖమ్మంలో పింకు ఖాయమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా పని చేశారని అన్నారు. ప్రజలు కూడా కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పునుకొల్లు నీరజ, ఆర్‌జేసీ కృష్ణ, కూరాకుల నాగభూషణం, దోరేపల్లి శ్వేత, అమరగాని వెంకన్న, బచ్చు విజయ్‌కుమార్, జహీర్ అలీ, చిన్ని కృష్ణారావు, పల్లా రాజశేఖర్, నాగరాజు, మెంతుల శ్రీశైలం, కోదాటి గిరి తదితరులు పాల్గొన్నారు.


ఖమ్మంలో బైక్ ర్యాలీ మధ్య ఉండి అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్

**మూడు వేల బైకులతో భారీ ర్యాలీ..**

ఖమ్మం నగరంలో మూడు వేల బైకులతో బీఆర్ఎస్ నిర్వహించిన భారీ ర్యాలీ నగర ప్రజలను ఆకట్టుకుంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పెవిలియన్ గ్రౌండ్ దగ్గర మొదలైన ఈ ర్యాలీ జడ్పీ సెంటర్, బోనకల్లు క్రాస్‌రోడ్, ముస్తాఫానగర్, చర్చీకాంపౌండ్, ప్రకాశ్‌నగర్, గాంధీచౌక్, శివాలయం రోడ్, జూబ్లీ క్లబ్, బస్‌డిపోరోడ్, రాపర్తినగర్, ఎన్టీఆర్ మార్గ్, ఇల్లెందు సర్కిల్, ఇందిరానగర్ సర్కిల్ మీదుగా మమత వైద్యశాల మైదానం వరకూ చేరుకుంది.

# సీఎం సహకారంతోనే 'ఇల్లెందు' అభివృద్ధి

- బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే 48 వేల ఎకరాలకు పోడు పట్టాలు
- గిరిజనులను ఆదుకున్న సీఎం కేసీఆర్‌కు బాసటగా నిలుద్దాం
- ఇల్లెందు ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియానాయక్
- భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

ఇల్లెందు, నవంబర్ 28: సీఎం కేసీఆర్ సహకారంతోనే ఇల్లెందు నియోజకవర్గంలో ఇంతటి అభివృద్ధి సాధ్యమైందని స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి హరిప్రియానాయక్ పేర్కొన్నారు. గిరిజనులను ఆదుకున్న సీఎం కేసీఆర్‌కు బాసటగా నిలుద్దామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే ఇల్లెందు నియోజకవర్గంలోని 48 వేల ఎకరాలకు పోడు పట్టాలు లభించాయని వివరించారు. ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇల్లెందు మంగళవారం రోడ్‌షో, భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జేకే కాలనీ నుంచి మొదలైన ఆ ర్యాలీ, రోడ్‌షో జగదాంబ సెంటర్, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ మీదుగా గోవింద్ సెంటర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆశీస్సులతో ప్రతి గ్రామాన్నీ అభివృద్ధి చేశానని, సీసీ రోడ్లు నిర్మించి వాటి రూపురేఖలు మార్చానని అన్నారు. పట్టాలతోపాటు పోడు భూములకు రైతుబంధు, రైతులకు రైతుబీమా అందించిన బీఆర్ఎస్‌కు అండగా ఉండాలని కోరారు. 76 జీవో ద్వారా పట్టణ ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చామని, మిగిలిన వారికి కూడా త్వరలోనే ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. అదే సమయంలో ఐదేళ్ల పదవులు అనుభవించి బీఆర్ఎస్‌ను వీడిన మోసగాళ్లకు బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు దిండిగాల రాజేందర్, మడత వెంకట్ గౌడ్, రమా వెంకట్‌గౌడ్, నాదెండ్ల శ్రీనివాస రెడ్డి, జానీపాషా, ఎస్.రంగనాథ్, జేకే శ్రీను, శీలం రమేశ్, మనోహర్ తివారి, బబ్లూ, పరుచూరి వెంకటేశ్వర్లు, మేకల శ్యాం, గిన్నారపు రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.


ఇల్లెందులో మాట్లాడుతున్న ఎంపీ వద్దిరాజు, చిత్రంలో హరిప్రియ, భారీగా హాజరైన జనం

## నూతన ప్రభుత్వంలో

# కొత్త మ్యానిఫెస్టోకు శ్రీకారం

- బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సీఎం అమలుచేస్తారు
- ఏజెన్సీలో మరింత మందికి సంక్షేమ పథకాలు అందుతాయి
- దుమ్ముగూడెం ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం, నవంబర్ 28: వచ్చే నెల 3 తరువాత మరోసారి ఏర్పడబోయే బీఆర్ఎస్ నూతన ప్రభుత్వంలో కొత్త మ్యానిఫెస్టో అమల్లోకి వస్తుందని బీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత సీఎం కేసీఆర్ ఈ మ్యానిఫెస్టోలోని పథకాలను అమల్లోకి తెస్తారని అన్నారు. దీంతో ఏజెన్సీలో మరింత మందికి మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందని, వచ్చే నెల 3 తరువాత కూడా అది కొనసాగుతుందని తేల్చిచెప్పారు. దుమ్ముగూడెం మండలంలో మంగళవారం పర్యటించిన ఆయన.. నర్సాపురం, కొత్త మారేడుబాక గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలకు వచ్చిన బీఆర్ఎస్ అభ్యర్థి మహిళలు, నాయకులు పూలదండలు, మేళతాళాలు, డప్పువాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంతవాసినైన తనకు ఇక్కడి సమస్యలపై సమగ్ర అవగాహన ఉందని అన్నారు. ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదిస్తే నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతానని అన్నారు. ఇప్పుడు అందుతున్నవేగాక మరిన్ని సంక్షేమ పథకాలను అందిస్తానని చెప్పారు. ఈ నెల 30న కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని మాట ఇచ్చారు. తొలుత నర్సాపురంలోని ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాన్ని సందర్శించుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, సాగి శ్రీనివాసరాజు, దామెర్ల శ్రీనివాసరావు, బొల్లి శేఖర్, శ్రీకాంత్, ఆకారపు శ్రీనివాసచారి, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో భాగంగా అభివాదం చేస్తూ ముందుకు సాగుతున్న తెల్లం

# అభివృద్ధిలో ములకలపల్లిని ముందుంచుతా..

- బీటీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ వంటివి మంజూరు చేయించా..
- ములకలపల్లి ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి నాగేశ్వరరావు

ములకలపల్లి, నవంబర్ 28: ములకలపల్లిని అభివృద్ధిలో ముందుంచుతానని అశ్వారావుపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇప్పటికే ఈ మండలంలోని మారుమూల పల్లెలకూ బీటీ రోడ్లు, మండల కేంద్రానికి సెంట్రల్ లైటింగ్ మంజూరు చేయించానని వివరించారు. గిరిజన ప్రాంతంగా ఉన్న ఈ మండలాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దానని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గమనించి కారు గుర్తు ఓటు వేయాలని కోరారు. ఎన్నికల ప్రచారం చివరి రోజైన మంగళవారం ములకలపల్లి మండలంలో ఆయన పర్యటించారు. మండల కేంద్రంతోపాటు సీతారాంపురం, పూసుగూడెం గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ.. ములకలపల్లిని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని, హాస్పటల్ అదనపు భవనం, అంతర్గత రహదారులు, హైలెవల్ వంతెనలు మంజూరు చేయించానని వివరించారు. ఈ ఎన్నికల్లో తనకు అత్యధిక మెజార్టీ అందించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు సున్నం నాగమణి, వగ్గెల పూజ, సోయం వీరభద్రం, మోరంపూడి అప్పారావు, మట్ల నాగమణి, మెహెరామణి, బైటి రాజేశ్, వాడే నాగరాజు, గొల్ల పెంటయ్య, గడ్డం భవానీ, సున్నం సుశీల, కుంజా నాగమణి, పామర్తి వెంకటేశ్వరరావు, నందమూరి సురేశ్, అడుసుమిల్లి రమణ, తుర్రం శ్రీను, సెనపాటి సీతారాములు, పుష్పాల చందర్‌రావు, బండి కొమరయ్య, పాలకుర్తి ప్రసాద్, కోమట్ల దుర్గాప్రసాద్, బిక్కుమళ్ల సుధాకర్, తాండ్ర రాంబాబు, తాండ్ర బుచ్చిబాబు, చీకటి ప్రకాశ్, కొండవీటి రాజారావు, పోతుగంటి భూమయ్య, పుష్పాల గోపి, గోలి రమణ, మోటా రవి, కొట్టె శేషు, జైభీమ్, నరసింహా తదితరులు పాల్గొన్నారు.


ములకలపల్లిలో ఎమ్మెల్యే మెచ్చా రోడ్‌షో ముందు భాగాన నడుస్తున్న ప్రజలు